నిద్రావస్థలో.. నిఘానేత్రం

- వరుస చోరీలతో ప్రజలు బెంబేలు
- సీసీ కెమెరాలు ఏర్పాటు చేయించాలని వేడుకోలు
- అవగాహనకే పరిమితమైన పోలీసులు





ఇందల్వాయి మండల కేంద్రం

ఇందల్వాయి : మండలంలోని ఆయా గ్రామాల్లో ని ఘా నేత్రాలు కరువవ్వ డంతో అక్రమార్కుల ఆగడాలకు అడ్డుకట్ట పడటం లేదు. దుండగులు నిత్యం త మ చేతివాటాన్ని ప్రదర్శి స్తున్నారు. అక్రమ వ్యాపారాలు జోరుగా సాగుతు న్నాయి. ప్రధాన కూడళ్లు, దుకాణాల వద్ద సీసీ కెమెరాలుంటే ఎలాంటి నేరాలనైనా సులభంగా ఛేదించే అవకాశం ఉంటుంది. సరైన నిఘా వ్యవస్థ లేకపోవడంతో నిం దితులను పట్టుకోవడం పోలీసులకు కష్టతరమవు తోంది.

రెచ్చిపోతున్న అక్రమార్కులు

మండల కేంద్రంతోపాటు గ్రామాల్లోని పలు ప్రధాన కూడళ్ల వద్ద సీసీ కెమెరాలు లేకపోవడం తో రాత్రివేళ అక్రమంగా ఇసుక, మొరం, కలప తరలిస్తున్నారు. గ్రామాల్లో ద్విచక్రవాహనాలు, ఇళ్ల ఎదుట నిలిపిన ట్రాక్టర్ల వస్తువులను దొం గిలిస్తున్నారు. అందుకు నిదర్శనమే ఇటీవల ఇందల్వాయిలో జరిగిన వరుస దొంగతనాలు. ఇప్పటికైనా పోలీసులు స్పందించి గ్రామాలు, మండల కేంద్రాల్లో సీసీ కెమెరాలను ఏర్పాటు చేయించాలని ప్రజలు కోరుతున్నారు.

చోరీలను అరికట్టొచ్చు..



సీసీ కెమెరాలను ఏర్పాటు చేసుకుంటే చోరీలు జరగ కుండా అరికట్టవచ్చు. చోరీ లు, ఏవైనా నేరాలు జరిగి నా సులభంగా నిందితుల ను పట్టుకునే అవకాశం ఉం టుంది. వ్యాపారులు, వీడీసీలు సీసీ కెమెరాలను ఏర్పాటు చేయించాలి. – ఎం అశోక్, ఇందల్వాయి

అవగాహన కల్పిస్తున్నాం

డిచ్‌పల్లి సర్కిల్ పరిధిలోని మండల కేంద్రాలు, గ్రామాల్లో సీసీ కెమెరాల ఆవశ్యకతపై విస్తృతం గా అవగాహన కల్పిస్తున్నాం. ఇప్పటికే కొన్ని చోట్ల ఏర్పాటు చేయించాం. వీడీసీలు, వ్యాపార సంఘాలతో సమావేశాలు నిర్వహించి సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకునేలా ప్రోత్సహిస్తు న్నాం.

– మల్లేశ్, సీఐ, డిచ్‌పల్లి సర్కిల్

ఆర్యవైశ్యులు రాజకీయంగా ఎదగాలి

- అర్బన్ ఎమ్మెల్యే ధన్‌పాల్ సూర్యనారాయణ



సువిధ ఆశ్రమాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే

సుభాష్‌నగర్ : ఆర్యవైశ్యులు హిందూ ధర్మరక్షణ, సేవా కార్యక్రమాలతోపాటు రాజకీయంగా రాణిం చాలని నిజామాబాద్ అర్బన్ ఎమ్మెల్యే ధన్‌పాల్ సూర్యనారాయణ ఆకాంక్షించారు. నగరంలోని కిషన్ గంజ్‌లో ఆర్యవైశ్య పట్టణ సంఘం ఆధ్వర్యం లో నిర్మించిన దుకాణ సముదాయం, సువిధ ఆశ్ర మాన్ని ఎమ్మెల్యే ఆదివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. అద్దె ఇళ్లల్లో నివసించే ఆర్యవైశ్య కుటుంబాల్లో ఎవరైనా చని పోతే వారికి ఎలాంటి ఇబ్బందులు లేకుండా అంత్య క్రియల నుంచి దశ దిన కర్మ వరకు ఉచితంగా సువిధ ఆశ్రమంలో ఆశ్రయం పొందవచ్చన్నారు. భారత్ – పాకిస్తాన్ మధ్య జరుగుతున్న యుద్ధంలో భాగంగా చోటు చేసుకున్న పరిణామాల్లో భారత సైన్యానికి మనోధైర్యాన్ని, ఆయురారోగ్యాలను ప్ర సాదించేలా ప్రతిఒక్కరూ నిత్య పూజలు చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో ఆర్యవైశ్య పట్టణ సంఘం అధ్యక్షుడు కొండా వీరశేఖర్ గుప్తా, కాసుబ సంపత్ కుమార్ గుప్తా, కాపర్తి వెంకటేశ్ గుప్తా, మామిడి రాజేందర్ గుప్తా, దొంతుల రాజా ప్రతాప్, ఇల్లందుల ప్రభాకర్, లాభిశెట్టి శ్రీనివాస్, సంఘం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

మతాలకు అతీతంగా పూజలు చేయాలి



నిజామాబాద్‌రూరల్ : ఇండియా – పాకిస్తాన్ మధ్య జరుగుతున్న యుద్ధంలో భారత త్రివిధ దళాలకు మనోధైర్యం ప్రసాదించాలని కోరుతూ కులమతా లకు అతీతంగా మందిరాల్లో పూజలు చేయాలని అర్బన్ ఎమ్మెల్యే ధన్‌పాల్ సూర్యనారాయణ పేర్కొ న్నారు. మల్లారం దత్త గుడిలో ఆయన ఆదివారం ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఉగ్రవాదాన్ని పెంచి పోషిస్తున్న పాకి స్తాన్.. మన దేశ పౌరులపై దాడులకు పాల్పడ టాన్ని భారత త్రివిధ దళాలు సమర్థవంతంగా తిప్పికొడుతున్నాయన్నారు. కాల్పుల విరమణ ఒ ప్పందం చేసుకొని మళ్లీ భారత్‌పై దాడులు చేయ డంతో పాకిస్తాన్ వంకర బుద్ధి ప్రపంచ దేశాలకు తెలిసిందన్నారు. ఉగ్రవాదానికి మద్దతునిస్తూ భార త్‌పై దాడి చేసే శత్రుదేశాలకు సైన్యం తగిన బుద్ధి చెబుతుందన్నారు.

క్లుప్తంగా

కొనసాగిన నామినేషన్ల స్వీకరణ



నిజామాబాద్‌నాగారం: నగర పట్టణ పద్మశాలి సంఘం ఎన్నికలు ఈనెల 25న స్థానిక పద్మశా లి ఉన్నత పాఠశాలలో జరుగనున్నాయి. ఈ సందర్భంగా సంఘం ఎన్నికల్లో భాగంగా ఆది వారం కూడా నామినేషన్ల స్వీకరణ ప్రక్రియ కొనసాగింది. వనం దేవిదాస్ ప్యానెల్ సభ్యు లు ఎన్నికల అధికారులకు నామినేషన్ పత్రాల ను మార్కండేయ మందిరంలో అందజేశారు. కార్యక్రమంలో సంఘం నాయకులు దీకొండ యాదగిరి, పుల్లం హన్మాండ్లు, గుజ్జ రాజేశ్వరి, గుద్దెటి వెంకటనర్సయ్య, గెంట్యాల వెంకటన ర్సయ్య, నాగభూషణం, ఎనుగందుల మురళి, చింత శంకర్, సత్తయ్య, అవదూత రాములు, గుడ్ల భూమేశ్వర్, లింబాద్రి పాల్గొన్నారు.

ప్రైవేట్ కళాశాలలపై చర్యలు తీసుకోవాలి

నిజామాబాద్‌అర్బన్: జిల్లాలో నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరిస్తున్న ప్రైవేట్ కళాశాలల పై చర్యలు తీసుకోవాలని తెలంగాణ విద్యార్థి ఉద్యమ వేదిక రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ లాల్ సింగ్ ఆదివారం ఒక ప్రకటనలో డిమాండ్ చేశా రు. జిల్లాలోని కొన్ని ప్రైవేట్ కళాశాలలు ఎప్ సెట్ ఫలితాల్లో ఎక్కడో వచ్చిన ర్యాంకులను ఇక్కడి బ్రాంచీల్లో చూయించడం దారుణమని అన్నారు. విద్యార్థులు, తల్లిదండ్రులను మోసం చేస్తున్నారని వీరిపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరిస్తున్న కళాశాలలపై విద్యాశాఖ ఉన్న తాధికారులకు ఫిర్యాదు చేస్తామని అన్నారు.

ఆకుల కొండూర్‌లో ఆపరేషన్ సిందూర్ ర్యాలీ



నిజామాబాద్ రూరల్: నిజామాబాద్ రూరల్ మండలంలోని ఆకుల కొండూరు గ్రామంలో వాయుపుత్ర యువజన సంఘం ఆధ్వర్యంలో ఆపరేషన్ సిందూర్‌లో భాగంగా పాకిస్తాన్‌తో జరుగుతున్న యుద్ధంలో వీర మరణం చెందిన భారత సైనికులకు ఘన నివాళులు అర్పిం చారు. ఆదివారం సంఘం సభ్యులు గ్రామం లోని ప్రధాన వీధుల్లో నినాదాలు చేసి ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో యూత్ సభ్యులు రవి, సాయి కుమార్ రాకేష్ చిన్న మాజీ సర్పంచ్ అశోక్, కొండూరు మధు, శ్రీను పీరాజ్ శంకర్ నితిన్ రాజు సందీప్ రఘు కిరణ్ గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు

వాకర్స్ ఆధ్వర్యంలో సంఘీభావ ర్యాలీ



నిజామాబాద్‌అర్బన్: దేశ సైనికులకు సం ఘీభావంగా పాత కలెక్టరేట్ గ్రౌండ్ వాకర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఆదివారం సంఘీ భావ ర్యాలీ చేపట్టారు. కలెక్టరేట్ గ్రౌండ్ నుంచి బస్టాండ్ వరకు ర్యాలీ చేపట్టారు. పాకిస్తాన్ కాల్పుల్లో మరణించిన ఆంధ్రప్రదేశ్‌కు చెందిన మురళినాయక్‌కు నివాళులర్పించారు. ఈ కార్య క్రమంలో గడ్డం మనోహర్ , మూడ శ్రీనివాస్, సంజీవ్ తదితరులున్నారు.

మురళీనాయక్‌కు ఘన నివాళులు



నిజామాబాద్‌రూరల్: నగరంలోని సారంగ పూర్‌లో స్వామి వివేకానంద యూత్ సభ్యులు ఆపరేషన్ సిందూర్‌లో అమరుడైన మురళీనా యక్‌కు ఆదివారం రాత్రి ఘన నివాళులు అర్పిం చారు. ఈ సందర్భంగా కొవ్వొత్తులతో ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో యూత్ సభ్యులు, కాలనీవాసులు పాల్గొన్నారు.

ఇస్కాన్ ఆధ్వర్యంలో నృసింహస్వామి జయంతి

ప్రత్యేక పూజలు చేసిన సీపీ సాయిచైతన్య



ఆలయంలో పూజలు చేస్తున్న సీపీ సాయిచైతన్య



సీపీని సన్మానిస్తున్న సభ్యులు

నిజామాబాద్ రూరల్ : నగరంలోని కంఠేశ్వర్‌లో ఉన్న ఇస్కాన్ ఆలయంలో నృసింహ స్వామి జయంతి వేడుకలను ఆదివారం ఘనంగా నిర్వ హించారు. వేడుకలను సీపీ సాయిచైతన్య ముఖ్య అతిథిగా హాజరై పూజలు చేశారు. సీపీ మాట్లాడు తూ.. జిల్లా ప్రజలు సుభిక్షంగా ఉండాలని స్వామి వారిని వేడుకున్నట్లు తెలిపారు. అనంతరం సీపీని బీజేపీ ఓబీసీ మోర్చ రాష్ట్ర అధికార ప్రతినిధి మాదాసు స్వామియాదవ్ ఘనంగా సన్మానించారు. ఇస్కాన్ ఆలయంలో ఏర్పాటు చేసిన ప్రవచనాలను సీపీ శ్రద్ధగా విని అక్కడ ఉన్నవారికి ఆధ్యాత్మిక సం దేశం ఇచ్చారు. చిన్నారులు ప్రదర్శించిన నృత్యా లను సీపీ తిలకించారు. కార్యక్రమంలో ఇస్కాన్ నిర్వాహకులు రామానందరాయప్రభుదాస్, నరేశ్ ప్రభు, బలరాం దాస్, ఇస్కాన్ సభ్యులు, భక్తులు పాల్గొన్నారు.

అందాల పోటీలను నిర్వహించడం ఆక్షేపణీయం



సిరికొండ: రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీ లను అమలు చేయకుండా మహిళల అందాల పోటీలు నిర్వహించడం ఆక్షేపణీయమని ప్రగతి శీల మహిళా సంఘం ఆర్మూర్ డివిజన్ అధ్యక్షురాలు పి రమ అన్నారు. మండలంలోని గడ్కోల్‌లో ఆదివా రం నిర్వహించిన సంఘం సమావేశంలో ఆమె మా ట్లాడుతూ.. రాష్ట్రంలో నిరుద్యోగం, యువత మత్తు కు బానిస అయి మహిళలపై దాడులు చేయడం, రై తుల, కూలీల సమస్యలు తీవ్రంగా ఉంటే వాటిని పక్కన పెట్టి రూ. రెండు వందల కోట్లు వృథాగా ఖ ర్చు పెట్టి అందాల పోటీలు నిర్వహించడం సిగ్గు చే టని ఆరోపించారు. కార్యక్రమంలో పుష్పలత, గం గామణి, లావణ్య, సుశీల, సావిత్రి, లతిక, బాలల క్ష్మి, విజయ, మణెమ్మ, రాజమణి, నర్సవ్వ, రామ గంగు, రాజవ్వ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా పోచమ్మ తల్లి జాతర



బైరాపూర్ పోచమ్మ తల్లి జాతరలో భక్తులు

మండలంలోని బైరాపూర్ పోచమ్మ తల్లి జాతరను గ్రామస్తులు ఆదివారం ఘనం గా నిర్వహించారు. అమ్మవారికి నైవేద్యం సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు. ప్రత్యేక పూజలు చేసి రథయాత్ర నిర్వహిం చారు. వర్షాలు సమృద్ధిగా కురిసి పాడి పంటలు బాగా పండాలని అమ్మవారిని వేడుకున్నారు. అమ్మవారి ఆశీర్వాదంతోనే గ్రామం, ఈ ప్రాంతం ముంపునకు గురి కాకుండా ఉందని, భవిష్యత్‌లోనూ అమ్మవారి దీవెనలు తమపై ఉండాలని గ్రామస్తులు అమ్మవారికి పూజలు చేపట్టారు. సోమవారం బైరాపూర్‌లో కుస్తీ పోటీలు ఉంటాయని తండా పెద్దలు తెలి పారు.

– మోపాల్

వీడీసీల దౌర్జన్యాలపై న్యాయపోరాటం చేస్తాం



జక్రాన్‌పల్లిలో మాట్లాడుతున్న దేవరాజ్‌గౌడ్

జక్రాన్‌పల్లి: గ్రామ అభివృద్ధి కమిటీల పేరుతో దౌర్జన్యాలకు పాల్పడుతున్న వీడీసీలపై న్యాయ పోరాటం చేస్తామని ఇండియన్ లీగల్ ప్రొఫెషనల్స్ అసోసియేషన్(ఐఎల్‌పీఏ) రాష్ట్ర అధ్యక్షుడు అడ్వ కేట్ దేవరాజ్‌గౌడ్ అన్నారు. ఆదివారం భారతీయ విద్యార్థి మోర్చా రాష్ట్ర అధ్యక్షుడు బట్టు శ్రీధర్, ప్రధాన కార్యదర్శి రాజేశ్, ఐఎల్‌పీఏ కమిటీ ఆధ్వ ర్యంలో జక్రాన్‌పల్లిలో నిజ నిర్ధారణ సమావేశం నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. వీడీసీలు చేస్తున్న అన్యాయాలపై న్యాయపరంగా కోర్టులో కేసులు దాఖలు చేస్తామన్నారు. జక్రాన్‌ప ల్లిలో చాకలి, ఎస్సీ కులస్తులు వీడీసీ అన్యాయాలను నిజ నిర్ధారణ కమిటీకి వివరించారన్నారు. జక్రాన్‌ప ల్లిలో 1978లో చాకలి కులస్తులకు ప్రభుత్వం 28 గుంటల భూమిని కేటాయించిందన్నారు. ఇందులో నుంచి ఆధిపత్య వీడీసీ నాయకులు బెదిరించి 18 గుంటల భూమిని బలవంతంగా లాక్కున్నారని తెలిపారు. ఈ భూమి విషయంలో చాకలి కులస్తు లకు వీడీసీ సభ్యులకు మధ్య భూవివాదం చోటు చేసుకుందన్నారు. దీంతో వీడీసీ సభ్యులు చాకలి కులస్తులను అకారణంగా బహిష్కరణ చేశార న్నారు. ఈ విషయంలో ఐఎల్‌పీఏ బాధితులకు అం డగా ఉంటుందన్నారు. గ్రామ అభివృద్ధి పేరిట వీడీ సీలు ఎస్సీ, బీసీలపై ఆధిపత్యం చెలాయిస్తు న్నాయని ఆరోపించారు. బాధితులకు అండగా ఉం డి న్యాయం జరిగే వరకు న్యాయ పోరాటం చేస్తామ న్నారు. సమావేశంలో ఐఎల్‌పీఏ బృందం సభ్యులు శాంసన్, కృష్ణారెడ్డి, సాయి, నరేందర్, ఆంజనేయ లుగౌడ్, రాజారాం, సుమలత, సురేశ్, వెంకటేశ్ ప్రసాద్, న్యాయవాది రాజశేఖర్, రజక సంఘం జిల్లా అధ్యక్షుడు శంకర్, గ్రామ అధ్యక్షుడు జగడం సురేశ్, సభ్యులు పాల్గొన్నారు.

వైభవంగా లక్ష్మీనృసింహ జయంతి



డిచ్‌పల్లి ఖిల్లాలో పూజలు చేస్తున్న పండితులు



నాగారంలో హోమం నిర్వహిస్తున్న పురోహితులు



పెద్దవాల్గోట్‌లో..

డిచ్‌పల్లి: మండలంలోని ఖిల్లా డిచ్‌పల్లి గ్రామం పాలరాతి ఆలయంలో శ్రీలక్ష్మీ నృసింహుడి జయం తి వేడుకలను వైభవంగా నిర్వహించారు. ఉత్స వాల్లో భాగంగా ఆదివారం స్వామి వారి జయంతి వేడుకలను ఆలయ అనువంశిక ప్రధానార్చకుడు వడియాల్ రవికుమార్ నేతృత్వంలో వేదపండి తులు ఘనంగా చేపట్టారు. ఉదయం స్వామి వారికి ప్రత్యేక పంచామృత అభిషేకములు, నారసింహ అనుష్టాన కార్యక్రమాలు నిర్వహించారు. ఆలయం లో భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. ఉత్సవాల్లో భాగంగా సోమవారం ఉదయం స్వామి వారి కల్యాణ వేడుకలను ఘనం గా నిర్వహించనున్నట్లు ఆలయ అర్చకులు వడి యాల్ రవికుమార్ తెలిపారు. భక్తులు ఉత్సవాలను విజయవంతం చేయాలని కోరారు.

నాగారంలో..

నిజామాబాద్‌రూరల్: నగరంలోని నాగారంలో ఉన్న శ్రీలక్ష్మీనృసింహ స్వామి ఆలయంలో స్వామి వారి జయంతి వేడుకలను పురస్కరించుకొని సుద ర్శన హోమం శాస్త్రోక్తంగా నిర్వహించారు. హోమం లో పాంచజన్య జ్యోతిష్యాలయ వేదపండితులు సముద్రాల శ్రీధరచార్య వేదమంత్రాలు పఠించగా శ్రీసుదర్శన జ్యోతిష్య ఆలయ వేదపండితులు కం దాళై వినోద్‌కుమార్ ఆచార్య యజ్ఞ తంతు చేప ట్టారు. సుదర్శన శతకంలోని మంత్రాలు పఠిస్తుం డగా భక్తులు హోమం నిర్వహించారు. అనంతరం ఆలయ ప్రాంగణంలో ప్రత్యేకంగా అలంకరించిన వేదికపై లక్ష్మీనరసింహస్వామి ఉత్సవ విగ్రహాలను ఉంచి పుణ్యాహవాచనం, కల్యాణ వేడుకలు చేప ట్టారు. ఆలయ కమిటీ ప్రతినిధులు పాల్గొన్నారు.

పెద్దవాల్గోట్‌లో..

సిరికొండ: మండలంలోని పెద్దవాల్గోట్ సమీపంలో ఉన్న గిరిధారి కుంజ్ హరే కృష్ణ ఇస్కాన్ మందిరం లో నృసింహ స్వామి జయంతి వేడుకలు, నరసిం హ చతుర్దశిని ఆదివారం వైభవంగా నిర్వహిం చారు. ఉత్సవాల్లో ఆలయ ప్రతినిధి గౌరచంద్రదాస ప్రభుజీ నరసింహ స్వామి మూల విరాట్‌కు అభిషే కం, మహా నరసింహ హోమం చేపట్టారు. భక్తులకు ప్రవచనాన్ని వినిపించారు. తాను రచించిన అభి మన్యు అనే పుస్తకాన్ని ఆవిష్కరించారు. భక్తులకు ప్రసాద వితరణ చేశారు. రసానంద ప్రభుజీ, భక్తులు పాల్గొన్నారు.

మానవత్వం చాటిన ఎమ్మెల్యే

- రోడ్డు ప్రమాదంలో గాయపడ్డ బాధితుడిని ఆస్పత్రికి తరలింపు

ఇందల్వాయి: చంద్రాయన్‌పల్లి శివారులో ఆది వారం రోడ్డు ప్రమాదం జరిగింది. ఈ ఘటనలో వ్యక్తికి తీవ్రగాయాలయ్యాయి. హైదరాబాద్ నుంచి నిజామాబాద్ జిల్లా కేంద్రానికి తిరిగి వస్తున్న రూరల్ ఎమ్మెల్యే డాక్టర్ భూపతిరెడ్డి ప్రమాద ఘటనను చూసి వెంటనే అక్కడికి వెళ్లి గాయాలపాలైన బాధితుడి వద్దకు వెళ్లి మంచి నీరు ఇచ్చారు. అనంతరం అంబులెన్స్‌కు ఫోన్ చేసి ఆస్పత్రికి తరలించారు. రోడ్డు ప్రమాదంలో గాయపడ్డ బాధితుడిపై ఎమ్మెల్యే భూపతిరెడ్డి చూపిన మానవత్వంపై పలువురు అభినంద నలు తెలిపారు.

సినిమాలు

ఉషా ప్రసాద్ మల్టీప్లెక్స్ (గీతా ఏషియన్)

స్క్రీన్-1 సింగిల్ -11.00, 4.40
హిట్-1.30, 7.30
జగదేకవీరుడు అతిలోక సుందరి-10.30
స్క్రీన్-2 సింగిల్-1.30, 7.30, 10.30
స్క్రీన్-3 జగదేకవీరుడు అతిలోక సుందరి-11.00, 4.30
శుభం-1.40, 7.20, 10.20

పీవీఆర్ మల్టీప్లెక్స్ (వేణు మాల్)

స్క్రీన్-1 సచిన్-11.20,
సింగిల్-1.40, 7.25, 10.10 -రైడ్-2(హిందీ)-4.25
స్క్రీన్-2 తుడరుమ్-11.20
శుభం-2.40, 5.20, 8.00, 10.40
స్క్రీన్-3 జర్నీ-11.00 - రైడ్-2(హిందీ)-1.45
కలియుగం-8.00 - హిట్-4.45, 10.25
స్క్రీన్-4 సీఎం పెళ్లాం-11.40
జగదేకవీరుడు అతిలోకసుందరి-2.30
బ్లైండ్‌స్పాట్-5.40- రైడ్-2(హిందీ)-7.45
తుడరుమ్-10.40
లలితామహల్ శుభం దేవి సింగిల్
నటరాజ్ జగదేకవీరుడు అతిలోకసుందరి
విజయ్ హిట్

బంగారం ధరలు (10గ్రాములు)

24 క్యారెట్స్	98,680	వెండి(కిలో)	1,10,000
22 క్యారెట్స్	90,450	– నిజామాబాద్ బిజినెస్	

మాంసం ధరలు

చికెన్	ధరలు (కిలోకు)	డ్రెస్సడ్	190
		లైవ్	160
స్కిన్‌లెస్	220	మటన్	800

కూరగాయల ధరలు(రూ.)

	హోల్‌సేల్	రిటైల్		హోల్‌సేల్	రిటైల్
టమాట	6	10	గాజరుగడ్డ	30	60
బెండకాయ	40	50	పచ్చిమిర్చి	35	50
బీరకాయ	50	80	దోసకాయ	20	40
దొండకాయ	35	60	ఆలుగడ్డ	25	50
బీర్నిసుకాయ	80	120	గోబిగడ్డ	8	16
కాకరకాయ	30	50	గోబిపువ్వు	25	50
వంకాయ	20	40	బీట్‌రూట్	25	50
పాలకూర	20	40	కరివేపాకు	40	60
మెంతికూర	70	100	చామగడ్డ	60	80
కొత్తిమీర	20	40	గోరుచిక్కుడు	40	60
పుదీనా	40	60	చిక్కుడుకాయ	40	60
క్యాప్సికం	40	80	మామిడికాయ	30	50

–సుభాష్‌నగర్

బీజేపీ మోపాల్ మండల ప్రధాన కార్యదర్శిగా రచ్చ ఆనంద్



మోపాల్: బీజేపీ జి ల్లా సంస్థాగత నిర్మా ణంలో భాగంగా సా రంగపూర్ హనుమా న్ నిజామాబాద్ రూ రల్ కార్పొరేషన్ మండల ప్రధాన కార్యదర్శిగా బోర్గాం (పి) 5వ డివిజన్‌కు చెందిన రచ్చ ఆనంద్ నియమి తులయ్యారు. ఈ మేరకు ఆదివారం బీజేపీ కార్యాలయంలో పార్టీ జిల్లా అధ్యక్షుడు దినేశ్ కులాచారి చేతులమీదుగా ఆనంద్ నియామకప త్రాన్ని అందుకున్నారు. మండలంలో ప్రజలు ఎదు ర్కొంటున్న సమస్యలను గుర్తించి ఉద్యమాలు చేప డతామని, పార్టీని సంస్థాగతంగా పటిష్ట పర్చి అన్ని వర్గాల్లో మరింత విస్తరించడానికి కృషి చేస్తానని ఆనంద్ పేర్కొన్నారు. అదేవిధంగా సారంగపూర్ హనుమాన్ నిజామాబాద్ రూరల్ కార్పొరేషన్ మం డల బీజేవైఎం అధ్యక్షుడిగా మామిడాల సునీ ల్‌కుమార్ నియమితులయ్యారు. ఆయనకు దినేష్ కులాచారి నియామకపత్రం అందజేశారు. కార్యక్ర మంలో మండల అధ్యక్షుడు జంగిటి ఆనంద్‌కు మార్, ఆమంద్ విజయ్, యాదాల నరేశ్, రాజేశ్వర్ రెడ్డి, నాయుడి రాజన్న తదితరులు పాల్గొన్నారు.

బ్రిడ్జి పనులను అడ్డుకున్న గ్రామస్తులు



మోపాల్: మండలంలోని ముదక్‌పల్లి నుంచి బాడ్సి వెళ్లే దారిలో దర్గా వద్ద బ్రిడ్జి పనులను కాంట్రాక్టర్ నాసి రకంగా చేపడుతున్నారని గ్రామస్తులు ఆదివారం పనులను అడ్డుకున్నారు. బ్రిడ్జి నిర్మాణం తర్వాత ఇరువైపులా రోడ్డు చదును చేసేందుకు మొరం పనులు ప్రారంభించారు. అయితే నాణ్యమైన మొరం కాకుండా చెత్తాచెదారంతో కూడిన మట్టితో పనులు చేస్తుండటంతో గమనించిన గ్రామస్తులు పనులను అడ్డుకున్నారు. మొరంలో చిత్తు కాగితాలు, పాత సంచులు, ఫ్లెక్సీలు, పాత బట్టలు, ఇటుక పొడి, పగిలిన బాటిళ్ల ముక్కలు, ఇతరత్ర చెత్తాచెదారం నింపుతున్నారని ఆరో పించారు. చిన్నపాటి వర్షం కురిసినా పూర్తిగా గుంతలమయంగా మారుతోం దని, ప్రమాదాలు జరిగే ఆస్కారముందని వారు మండిపడుతున్నారు. సంబం ధిత అధికారులు స్పందించి నాణ్యమైన పనులు చేపట్టేలా చర్యలు తీసుకో వాలని గ్రామస్తులు డిమాండ్ చేస్తున్నారు.

వైభవంగా బీరప్ప ఉత్సవాలు



సిరికొండ: మండల కేం ద్రంలో గొల్ల, కుర్మల ఆరాధ్యదైవం బీరప్ప దేవుడి ఉత్సవాలను ఆది వారం వైభవంగా నిర్వ హించారు. ఉత్సవాల్లో భాగంగా ఊరి చెరువు నుంచి లింగాలను ఒగ్గు కళాకారులు డోలు వాయిద్యా లతో ఊరేగింపుగా బీరప్ప ఆలయం వద్దకు తీసుకొచ్చారు. గొల్ల, కుర్మల ఇళ్లపై సరి చల్లుతూ ఒగ్గు కళాకారులు డోలు వాయిస్తు నృత్యాలు చేశారు.